# ప్రజాకవి' తయారయాడు...

★ జె. చిన్నబాబు
తెనాలి.

కవి నడిపిస్తున్నాడు. కలం నడుస్తోంది! ఎన్నో గత కాలంనాటి విపరీత అనుభూతుల్ని ఆలోచిస్తున్నాడు నిశ్శబ్దంగా చీకటిరాత్రి ఊగిసలాడుతోంది ఎక్కడా వెల్తురులేని కాటుకలాంటి చీకటిలో తుమ్మచెట్టు ప్రేయసిలా, విలాసినిలా కవిచుట్టూ ప్రేమతత్వాన్ని అల్లుతోంది. కవిహృదయం పరిభ్రమించింది మనస్సు ఉత్తేజిత మైంది. కలం యింకా నడుస్తూనేఉంది; కవి సారథిలో కూర్చునే ఉన్నాడు. తుమ్మచెట్టు మళ్లీ చీకట్లో చూశాడుకవి "నల్లటి యీచీకటి నానన్నటి నడుముకు ఒక చక్కటి నూలుచీరై నీఅందాన్ని ఉద్దీప్తంచేసింది నీవిచిపోయిన కొమ్మల మృదుత్వంలోని అల్లికే మానవున కందరాని ఒకఅందమైన స్త్రీకురులై విలసిల్లుతున్నాయి. సృష్టి సాంగత్యంతో నీకేమిటి దాంపత్యం?—" కవి రసికుడయ్యాడు. ఊర్వశిలాంటి మేనకలాంటి అనేక అందమైన ముఖాలు తనహృదయంలో తనచుట్టు ఉన్న వాతావరణంలో తాండవిస్తున్నారు. ప్రేమగాధను వర్ణిస్తున్నాడు కవి. కథలో కథానాయకుడి పాత్ర సరిగా కుదరటంలేదు; వాళ్లిద్దరికి అండగా తను ఉండేటాకా చాలాఎక్కువైంది: వారిలో అభిప్రాయాలు వాళ్ళతో చెప్పించలేక పోయాడు. ప్రేమీ ప్రేమికులు ఎన్నోచోట్ల విహారంచేశారు. కసితీరా వారిని ఆలింగనం చేయించాడు కవి. కసితీరలేదు కవికి; యింకా దూరంగా అవ్యక్తంగా వారిని సంగ్దిగ్ధావస్థలో వుంచాడు. కవికి చాలుపోలేదు: ఇక నాయికి నడుము, వక్షస్థలము ఎన్నో రకాలుగా వర్ణించాడు. రెవికలోని బిగువతనం పమిటలేని విసురుతనం చిత్రించాడు

ఆమె అవయవాల్ని ముఖాన్ని వర్ణించే ఓ స్థాయి కవికియింపుగా లేకపోయింది. ఒకసారి నాయికిని వివస్త్రవుగా నాయకుడికి చూపించి కథలోని 'టెంపో' కోసం మళ్లీ సిగ్గును సృష్టించాడు యిద్దర్లో. కవిని ప్రజానీకం అప్పటికే స్తుతించింది కవిలోని ఔదార్యం ముందడుగు వేసింది. ఈసారి నగ్నమైన స్త్రీలోని "నగ్నసత్యాలు" బయటకు కక్కాడు కవి. కవి దేవితోనే తపిస్తున్నట్లు బాధపడ్డాడు. నాయకుడు నాయికికి యెంతో ఆకర్షణీయంగా ఉండేట్లుచిత్రించి ఆమెచేతే అతడిలోని ఉదాత్తతను ఆశంసింప చేశాడు. కవిహృదయం భగ్గుమంది —యెన్నో చెప్పాడు ప్రేమంటే నిర్వచించాడు, ప్రేమను గురించి వ్యాసాన్నే వ్రాశాడుకవి కవి యీసారి అలసిపోయాడు. పిచ్చివాడైపోయాడు తిన్నతిండి అరిగిపోయిందికవికి బుర్రలోని ఆలోచనలు అయిపోయాయి. పొడి అయిపోయింది. "బ్రెయిన్" ఖాళీ అయిపోయింది కరుపు- కలాన్ని దులిపాడు సిరాఅయిపోయింది కలానికి- కలం ఆగింది కవి ఆగిపోయాడు-

పొడారి పాయాయి అవయవాలు. "పోటప్సీ" నశించి దివాంట్లో. నిర్జీవం కనిపించింది అతనికి. చుట్టూ చూసుకున్నాడు. కవికి యింకా చీకటిరాత్రి కనుపిస్తూనేవుంది కాని తుమ్మచెట్టులాంటి ప్రేయసి ఏది? చీకటి రాత్రిలోని అందంయేది? కవికి ఈసారి చీకటిరాత్రి చాలా భయాన్ని ఉత్పన్నం చేస్తోంది కవి పరిశీలించాడు. దీక్షగా చూశాడు. ఎక్కడా ప్రేయసి జాడలేదు. అంతా అల్లకల్లోలంగావుంది చీకట్లో. మనుష్యాకారాలు మాత్రం ఎఱ్ఱటి కాగటాలతో కవి కళ్లలోకి దూసుకువస్తున్నారు. వారంతా ఆకలికేకలు వేస్తున్నారు వారికంతా గెడ్డాలుపెరిగాయి; వారికళ్లు నాలాలోతుకు పోయిఉన్నాయి, ముఖంలో నిస్తేజం- కాని పట్టుదల సవాళ్లుచేస్తున్నాయివారి

కాగడాలు అరుస్తున్నాయి. కవికళ్ళలోకి ప్రవేశిస్తున్నాయి. కవి చెలించిపోయాడు, జేబులు తడుముకొన్నాడు.... స్వేచ్ఛగా ప్రేమతత్వంలో మునిగిపోయిన కవి జేబుల్లో కాణీకూడా లేదు. ఆకలి ముంచెత్తింది కవికి. ఎక్కడికివెళ్తాడు? కవియింతో మధురమధురమైన ప్రణయగీతికలు యిస్తానని వాగ్దానంచేశాడు ప్రపంచానికి. కాని ప్రపంచం మళ్లీ తనని పిలవలేదే!

అసలు తిండిలేదే ముందర. కవికి ఆకలి యెక్కువైంది. గట్టిగా అరచాడు.... కవికి తెలిసింది ఆకలి ఏంచేయగలదో కవికి తెలిసింది కాగడాల ఊరేగింపు!— కవికితెలిసింది వారికళ్ళలోని నిర్జీవం!— కవికి తెలిసింది వారి సిధిల హృదయాల సింహనాదం!

మళ్లీ కవి నడిపిస్తున్నాడు కలం నడుస్తోంది వేగంగా ఆతృతగా నడుస్తోంది కలం! ఎట్టటి రక్తంలా ఉన్నాయి అక్షరాలు. ప్రతి అక్షరంలో ఉద్రేకం ఆవేశంవుంది ప్రతిమాటా భవిష్యత్తును రూపొందిస్తోంది

గుబులలోంచి, బురదలోంచి, మురికిలోంచి కుళ్ళులోంచి లేచిన ఆవయవాల నిప్పత్తువ కవి వ్రాసిన కావ్యంలో కత్తిలోని మెరుపులా తళతళా మెరిసింది.

నిప్పులాంటి ఆవేశం, జల్లులాంటి చైతన్యం హిమంవంటి కర్కశం, కవివ్రాసిన గేయంలో కలకాలం అరిచాయి.

కవి ముందుకు వచ్చాడు. కవి హృదయం విహ్వలించింది. ప్రపంచం రెండుకళ్ళు తెరచి ముచ్చటైన కవి హృదయాన్ని చూస్తున్నది.

లేవవోయి! లేవవోయి!
ఓకర్షక మానవుడా
మానవత్వ ముందంటూ
మానవత్వ ముందంటూ
నీపిడికిలి బిగువుతో
లేవవోయి! లేవవోయి!

ఉద్దీప్తమైన ఆతదిరచనలు దూరంగా, బహుదూరంగా నడిచాయి. కవిని గుర్తించింది ప్రపంచం; ప్రజలు కవిని నోటారా పిలుచుకున్నారు— ఏమని—" ప్రజాకవి"

